తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
17 నవంబర్ 2025
Follow :





- రెండు వర్గాలుగా చీలిన ఫెడరేషన్
- ఒకరిపై మరొకరు బహిష్కృత వేటు
- గంట గంటకు గేమ్ చేంజర్..!!

# ఫెడరేషన్‌లో తీవ్ర సంక్షోభం

## 2006 నాటి సీన్ రిపీట్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 16 (జనంసాక్షి) :**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సంఘంలో తీవ్ర సంక్షోభం నెలకొంది. మాజీ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మధ్య నెలకొన్న వివాదం చినికిచినికి గాలి వానలా, ఫెను తుఫాన్ గా మారింది. ఒకరిపై ఒకరు ఏకంగా సంఘం నుండే బహిష్కృత వేటుకు గురయ్యారు. సంఘానికి అసలు వారసులం, వ్యవస్థాపకులం మేమే అంటే మేమే అని సభలూ, సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రకటించుకుంటున్నారు. అసలు సంఘానికి వారసులు ఎవరు? సంఘం ఎవరు చేతుల్లోకి వెళుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏర్పడిన అప్పటి (ఏపీయూడబ్ల్యుజె) సంఘంలో తీవ్ర సంక్షోభం మొదలై వివాదాలకు దారితీసింది. ఏకపక్ష నిర్ణయాలు ఒంటెద్దు పోకడల వల్ల 2006వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (ఏపీయూడబ్ల్యుజె) జర్నలిస్టు యూనియన్ నుండి బయటకు వచ్చి ఏర్పడింది (ఏపీడబ్ల్యుజేఎఫ్) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్. కాలక్రమేనా తెలంగాణ ఉద్యమం ఎగిసిపడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీలు జేఏసీలతోపాటు పౌర ప్రజాసంఘాలకు మద్దతుగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కూడా ఉద్యమాన్ని కొనసాగించింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత (టిడబ్ల్యుజేఎఫ్)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ గా కార్మిక శాఖలో నమోదు చేసుకొని అధ్యక్షులుగా మామిడి సోమయ్య ప్రధాన కార్యదర్శిగా బి.బసవపున్నయ్య మరికొంతమంది సభ్యులతో కార్మిక శాఖ నుండి రిజిస్ట్రేషన్ చేసుకొని సంఘాన్ని కొనసాగించుకుంటూ వచ్చారు. ఆ తరువాత ఫెడరేషన్ లో కూడా ఏకపక్ష నిర్ణయాలు ఒంటెద్దు పోకడలతో చాలాకాలంగా మాజీ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మధ్య వివాదాలు నెలకొన్నాయి. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, సంఘం బలోపేతానికి కృషి చేయడం లేదని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో ఈ వివాదం తలెత్తింది. దీంతో గతవారం రోజుల నుండి ఉదయం ఒకరు.. సాయంత్రం మరొకరు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్రిమినల్ చర్యలకు లీగల్ నోటీసులు పంపుకునే వరకు చేరింది. అయితే ఎవరి బలం వారు చూయించుకోవడానికి 33 జిల్లాలవ్యాప్తంగా సభలు, సమావేశాలు జరుపుకోవడానికి వాట్సప్ సోషల్ మీడియా ద్వారా మెసేజ్ లు పెట్టడం, రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు జరపడం పరిపాటిగా మారింది. దీంతో ఫెడరేషన్ సంఘంలో ఉన్న సభ్యులు మాత్రం ఆందోళనకు గురవుతున్నారు. సంఘం ఎవరి చేతిలోకి వెళ్తుంది? సంఘానికి మళ్లీ పూర్వ వైభవం వస్తుందా అనే సందేహం నెలకొంది.

**సంఘం నిబంధనలు తుంగలో తొక్కి బజారుపాలు చేశారు :**
**మామిడి సోమయ్య మాజీ రాష్ట్ర అధ్యక్షులు**
సంఘం నిబంధనలు (బైల)ను పక్కన పెట్టేసి సంఘం నిబంధనలు తుంగలో తొక్కి బజారుపాలు చేశారు. మొదటి నుండి సంఘం కోసం రాత్రి పగలు కష్టపడి ఎంతో కృషి చేశా. కొందరి ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలతో వల్లనే ఇలా జరిగింది. ఇప్పటికే లీగల్ నోటీసులు పంపించాం. కచ్చితంగా సంఘం వ్యవస్థాపకులం మేమే. సంఘం మా చేతుల్లోనే ఉంటుంది.

**కుట్రలు చేసి సంఘాన్ని విచ్చిన్నం చేయాలనుకున్నారు :**
**బి.బసవపున్నయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
కుట్రలు చేసి ఫెడరేషన్ ను విచ్చిన్నం చేయాలని చూశారు. సంఘం బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా కృషి చేశాం. మాపై లేనిపోని అబండాలు వేయడంతో పాటు మాజీ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తప్పుడు సాంకేతాలు పంపించారు. అనవసరమైన మాటలు మాట్లాడడం కాదు, ఆధారాలు ఉంటే చూపించాలి. న్యాయపరంగా పోరాడడానికి సిద్ధంగా ఉన్నాం.

## ప్రపంచ పెట్టుబడిదారుల చూపు తెలంగాణ వైపు

- పెట్టుబడిదారుల నిలయంగా తెలంగాణ
- దుబాయ్ ఫెస్టివల్ కంటే అద్భుతంగా నిర్వహిస్తాము
- ఫ్యూచర్ సిటీని పరిశీలించిన... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



లోపలి పేజీలో

## చేవెళ్లలో కొత్త పాఠశాల భవనానికి నాంది

**రౌండ్ టేబుల్ ఇండియాను అభినందించిన ఎమ్మెల్యే యాదయ్య**



లోపలి పేజీలో

## ప్రేమ పెళ్లి హత్య

- తమ్ముడి ప్రేమకు అన్న సహకరించాడని కిడ్నాప్ చేసి దారుణ హత్య..
- పెట్రోల్ పోసి తగలబెట్టిన వైనం..



గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో..

## అక్రమాల "గుట్టు"పై అధికారుల స్పందన

- కఠిన చర్యలు తప్పవు : కమిషనర్ ఆర్.వెంకటగోపాల్
- పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ అక్రమ నిర్మాణానికి నాకు ఎలాంటి సంబంధం లేదు : రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్


గుండ్లపోచంపల్లిలో
అక్రమాల గుట్టు
పురపాల సంఘం పరిధిలో జోరుగా నిర్మాణాలు
జనంసాక్షి

లోపలి పేజీలో

## మేడ్చల్ మున్సిపల్ ఉద్యోగిని శ్రీదేవికి బ్రెయిన్ స్ట్రోక్‌కి కారకులెవరు?

- మేనేజర్ బాధ్యతలు బదిలీపై వచ్చిన పవన్ కుమార్ కు ఇవ్వడం వల్లనేనా..?
- కమీషనర్, ఇన్చార్జి మేనేజర్ కలిసి వ్యవహారాలు చక్కబెట్టడంతో తీవ్ర మనస్థాపానికి గురైన మేనేజర్

## గ్యార్మి ఉత్సవాలలో పాల్గొన్న ..కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 16 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ దర్గాలో నిర్వహించిన గ్యార్మి ఉత్సవాలకు బి ఆర్.ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ సర్వ మతాలకు నిలయమన్నారు. రాజకీయాలకతీతంగా ,మతసామరస్యానికి ప్రతీకగా ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహమూద్, మైలారం రాజు, సమీర్, సాదిక్, మహమ్మద్, ప్రభు, ఫిరోజ్, యాదగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట, నవంబర్ 16 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చింతకుంట పల్లి గ్రామానికి చెందిన బొల్లు మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతరాలి కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల ద్వారా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అనేమోని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఆలుగడ్డ మల్లేష్ యాదవ్, అనేమోని జంగయ్య, హరి కృష్ణ, యాదయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**కేశంపేట, నవంబర్ 16 (జనంసాక్షి) :** మండల పరిధిలోని భోధునం పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలుగు లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ నీల లావణ్య పాండు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శంకర్ కు, సహకరించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిప్పళ్ళ శేఖర్ ,తర్ర హరేందర్, పిప్పళ్ళ గణేష్, ఎదిరే మహేష్, చాకలి మల్లేష్, గొరిగే కృష్ణయ్య , లక్ష్మయ్య, బాలరాజు, మహేష్, శ్రీను, విజయ్, ప్రదీప్, లింగయ్య, సత్తయ్య, పాల్గొన్నారు.

# కనిపించని కల్లాలు

## ధాన్యం ఆరబోసేందుకు స్థలం కరువు

# రోడ్లపైనే రైతుల వడ్లు

**రోడ్ల పక్కన వడ్లకుప్పలతో ప్రమాదాలు**
**ఉపాధి హామీలో కల్లాలు మంజూరు చేయాలని రైతుల వేడుకోలు**

**బొంరాస్ పేట,దుద్యాల,నవంబర్ 16 (జనంసాక్షి):** చేతికొచ్చిన ధాన్యం ఆరబోసేందుకు కల్లాలు లేకపోవడంతో రైతులు బీటీ రోడ్లనే కల్లాలుగా మార్చుకొని వరి ధాన్యం ఆరబోస్తున్నారు.ఉమ్మడి మండల వ్యాప్తంగా రైతులు వరి పంటను అత్యధికంగా సాగు చేసి దిగుబడి సాధించారు. ముఖ్యంగా బాపల్లితండా నుండి కొడంగల్ వెళ్లే డబుల్ బీటీ రోడ్డుపై ఒక సైడు మొత్తం దారి పొడవున రైతులు ధాన్యం రాశులను ఆరబెట్టారు. ధాన్యాన్ని ఆరబోసే క్రమంలో రైతులు ధాన్యం గుండా రాళ్లు పెట్టడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వాహనదారులు వాపోతున్నారు.ముఖ్యంగా రాత్రి వేళలో ధాన్యం కుప్పలపై నల్లటి కవర్లు కప్పి ఉండడంతో బీటీ రోడ్డు, ధాన్యం రాశులపై కప్పిన నల్లటి కవరు ఒకేలా ఉండడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. కల్లాలు నిర్మిస్తే మేలు ప్రభుత్వము జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్లాలు మంజూరు చేస్తే బాగుంటుందని పలువురు రైతులు అంటున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన పలు గ్రామాల్లో ధాన్యం తూకము ఇంకా



ప్రారంభం కాలేదు.అధికారులు స్పందించి వెంటనే ధాన్యము తూకం వేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలి

- క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం
- క్రీడలను ప్రోత్సహిస్తాం
- తాండూర్ లో జాతీయ క్రీడలకు కృషి చేస్తాం.

**మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**

**తాండూరు నవంబర్ 17(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తా మని,ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాతో పాటు, తాండూర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, ముఖ్యంగా తాండూర్‌లో జాతీయ క్రీడలునిర్వహిం చేందుకు కృషి చేస్తామని శాసనమండలి ప్రభుత్వ ఛీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం తాండూర్ పట్టణంలో తాండూర్ బిగ్ బాష్ లీగ్ సీజన్ 12 ఫైనల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్లో తాండూర్ తో పాటు హైదరాబాద్ జట్లు ఫైనల్ కు చేరుకున్న సందర్భంగా గెలుపు ఓటమిలు క్రీడల్లో సహజమని గెలిచినవారు మరిన్ని విజయాల కోసం తపించాలని, ఓడినవారు విజయాల కోసం పట్టుదలతో శ్రమిం చాలన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా రూపాయలు 50,000 రెండో బహుమతిగా రూపాయలు 30,000 అందిస్తున్నామని పేర్కొంటూ ఇలాంటి పోటీలను నిర్వహించడంలో తమ పాత్ర ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడరాదని, విద్యావంతులుగా క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు.పట్నం రాజేందర్ రెడ్డి స్మారకార్థం గతంలో వాలీబాల్, క్రికెట్ పోటీలను జాతీయస్థాయి క్రీడాకారులతో నిర్వహించామని అలాగే ముందు ముందు జాతీయ క్రీడలో నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తామని వెల్లడించారు. క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్,సీనియర్ నాయకుడు అబ్దుల్ రవూఫ్, బిర్కిట్ రఘు, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు ఆయుఫ్ ఖాన్ హలో, ఇంతెహాజ్, ఆదం ఖాన్, అబ్దుల్ కవి, అంజద్ అప్తర, మనీష్, విజయ భాస్కర్, అజరుద్దీన్ మారూఫ్, ఆయనతో ఉన్నారు.



## సమతుల్య ఆహారంతో ఆరోగ్యం

### అల్వాల్‌లో అవగాహన సభ

**అల్వాల్, నవంబర్ 16 (జనంసాక్షి):** అల్వాల్‌లో హెర్బా లైఫ్ వెల్‌నెస్ కోచ్ జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే అధిక బరువు, కొలెస్ట్రాల్, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయని, ఇందుకు అసమతుల్య ఆహారం, అలసత్వ జీవనశైలి ప్రధాన కారణాలని తెలిపారు. ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం, సరైన వెల్‌నెస్ రూటీన్ పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. వెల్‌నెస్ కమ్యూనిటీ సెంటర్ ద్వారా అనేక మందికి మంచి ఆరోగ్య మార్పులు వచ్చాయని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని ఆమె వివరించారు. కార్యక్రమంలో గిరి ప్రసాద్, రమాప్రియ, శారదా మాయ, జ్యోతి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ వారిని దర్శించుకున్న పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు నవంబర్ 16(జనంసాక్షి):** పాత తాండూర్ బోనమ్మ దేవాలయంలో అమ్మ వారిని పట్నం మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు.ఆదివారం పాత తాండూర్ లోని శ్రీ బోనమ్మ దేవాలయం లో జరిగిన బోనమ్మ జాతర మహోత్సవం లో పాల్గొని అమ్మ వారి ఆలయం చుట్టూ ప్రదక్షణాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బోనమ్మ దేవాలయం లో అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ పట్టణంతో పాటు తాండూర్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనమ్మ జాతర మహోత్సవంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,సీతారాం పేట్ హనుమాన్ మందిర్ చైర్మన్ దొరశెట్టి బీమ్ లింగం, బోనమ్మ దేవాలయం భక్త బృదాం సభ్యులు పరమటి వెంకట్ (మిర్చి), గూళి పరమేష్, నారా అశోక్, నారా శ్రీకాంత్, రవి, యువ నాయకులు అబ్దుల్ ఖవి, బిర్కెట్ రఘు, శివానంద్, అగ్గనూర్ సంకేత్, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ప్రభుత్వం ఆస్పత్రి తాండూరు పట్టణంలో వెంటనే ఏర్పాటు చేయాలి

**సిఐటియు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్**

**తాండూరు నవంబర్ 16(జనంసాక్షి):** ఈఎస్ఐ ప్రభుత్వం ఆస్పత్రి తాండూరు పట్టణంలో వెంటనే ఏర్పాటు చేయాలని సిఐటియు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆదివారంతాండూర్ పట్టణం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్ ని తాండూరు పట్టణంలో ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ కోశాధికారి బుస్స చంద్రయ్య మాట్లాడుతూ అనేక మంది జిల్లా లో కార్మికులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులుకు ఈఎస్ఐ పేరు పైన డబ్బులు కట్ అవుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి కార్మికులకు కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రమాదాలు జరిగిన అనారోగ్యాల గురైన ఈఎస్ఐ ప్రభుత్వం హాస్పిటల్ లేకపోవడంతో వైద్య సేవలు అందలేకపోతున్నాయి వికారాబాద్ జిల్లా డీసీఎల్ ఆఫీసును వెంటనే ఏర్పాటు చేయాలని కార్మికులకు కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి కార్మిక చట్టాలు అమలు చేస్తున్నారా లేదా యజమానులని జిల్లా డీసీఎల్ అధికారి లేకపోవడం వల్ల యజమానుల ఇష్టానుసారంగా కార్మికుల యొక్క శ్రమ దోపిడీకి గురైతు కార్మిక హక్కులని కాలరాస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదని సిమెంటు ఫ్యాక్టరీలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్న వారికి ఈఎస్ఐ ఆసుపత్రి వైద్య సేవలను అందుబాటులకు వెంటనే



తీసుకురావాలని వికారాబాద్ జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ఉన్నటువంటి జిల్లాలో కార్మికుల పరిస్థితి అధ్వానంగా ఈఎస్ఐ ప్రభుత్వం ఆసుపత్రి లేక డిస్టిక్ లేబర్ ఆఫీసర్ లేక కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాంట్రాక్టు ఎఎన్ఎంల 2 నెలలు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు తాండూర్ డివిజన్ నాయకులు కృష్ణ లక్ష్మణ్ సత్యనారాయణవిజ్ఞప్తి చేశారు.

# సేవా కార్యక్రమాలతోనే గుర్తింపు


**మండల ఎంపీటీసీల ఫోరం తాజా మాజీ అధ్యక్షుడు మొర శ్రీనివాస్**

**మొయినాబాద్. నవంబర్ 16(జనంసాక్షి):** సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు చేదోడువాదోడుగా ఉన్నప్పుడే ప్రజలు గుర్తిస్తారని మండల ఎంపీటీసీల ఫోరం తాజా మాజీ అధ్యక్షుడు. మొర శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొర శ్రీనివాస్ పేర్కొన్నారు ఆదివారము మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులుఎర్ర జంగయ్య కుమార్తె నందిని వివాహానికి మొర శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మొర శంకరయ్య చారిటబు ల్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చారిటబుల్ సభ్యులు మరో వెంకటేష్ విజయ లక్ష్మి ల చేతుల మీదుగా ఎర్ర పద్మ కుటుంబ సభ్యులకు అందజేశారు మీ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కీర్తిశేషులు మర శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు రెడ్డి పల్లి గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఆర్థిక స్తోమతతో బాధపడుతున్న వారికి తమ వంతు సహాయంగా అందించడం జరుగుతుందని తెలిపారు గ్రామ అభివృద్ధి దేయగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు రెడ్డిపల్లిలో గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామంలోని పేద



కుటుంబాలలో పెళ్లిళ్లు నిర్వహిస్తున్న సందర్భంలో వారికి ట్రస్టు ద్వారా ఇస్తే మెట్టెలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తేనే ప్రజలు గుర్తిస్తారని స్వచ్ఛందంగా శివ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వెంకటేష్, విజయలక్ష్మి కావలి ప్రవీణ్ ఎర్ర యాదయ్య పాల్గొన్నారు.

## పెండ్లిలో వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**మొయినాబాద్. నవంబర్ 16(జనంసాక్షి):** మండల పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో గల జెపిఎల్ గార్డెన్లో జరిగిన పెండ్లి వివాహ వేడుకల్లో వధూవరులను చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్భరత్ టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానేయ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఆదివారము హిమాయత్ నగర్ చౌరస్తాలోని జె పి ఎల్ గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర కే గణేష్ అధ్యక్షురాలు మంజుల శివరాజ్ కుమారుడు రాజేష్ కుమార్ వివాహము ఇమేజ్ నగర్ గ్రామానికి చెందిన మేడిపల్లి అనిత వెంకటేష్ కుమార్తె కావ్యతో ఘనంగా వివాహం జరిగింది ఈ వేడుకల్లో ప్రముఖులు ప్రజాప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఫంక్షన్ హాల్ లో పెళ్లిళ్ల సందడి నెలకొన్నద. మీ వివాహ వేడుకల్లో ఆయా పార్టీల నాయకులు కుమ్మరి రాము సంఘం మల్లేష్ మంగల్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిబి రోగులకు ఆహార బుట్టల పంపిణీ అభినందనీయం

**డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవీందర్ యాదవ్**




**తాండూరు నవంబర్ 16(జనంసాక్షి):** టిబి రోగులకు ఆహార బుట్టల పంపిణీ అభినందనీయమని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవీందర్ యాదవ్ అన్నారు. ఆదివారం బసవ కంటి ఆసుపత్రి మరియు తాండూరు సంజీవని ఆసుపత్రి స్పాన్సర్‌తో తాండూరులో టిబి రోగులకు ఆహార బుట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ టీబి రోగుల పట్ల మానవత అద్భుతంతో ముందుకు వచ్చి ఆహార బుట్టల పంపిణీ చేయడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది బసవ కంటి ఆసుపత్రి సిబ్బంది మరియు సంజీవని ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బోనమ్మ అమ్మవారి కరుణాకటక్షాలు నిండుగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



**తాండూరు నవంబర్ 17(జనంసాక్షి):** శ్రీ బోనమ్మ అమ్మవారి కరుణాకటాక్షాల నియోజకవర్గ ప్రజలపై నిరంతరం ఉండాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వేడుకున్నారు. ఆదివారం పాత తాండూరు బోనమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూఅమ్మవారు ఆశీస్సులు తాండూరు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గోన్నారు. అనంతరం ఆలయకమిటి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## శంషాబాద్‌లో యువకుడు అదృశ్యం



**రాజేంద్రనగర్, నవంబర్ 16(జనంసాక్షి):** శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో 33 ఏళ్ల అబ్దుల్ హనీఫ్ కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడు అబ్దుల్ హమీద్ తెలిపిన వివరాల ప్రకారం, అతని కొడుకు హనీఫ్ తన భార్య షబానా బేగంతో కలహాల కారణంగా గత కొంతకాలంగా తొండుపల్లిలో కిరాయి ఇంటిలో ఉంటున్నాడు. నవంబర్ 10 సాయంత్రం హనీఫ్ పంపిన వాట్సాప్ వాయిస్ మెసేజ్‌లో ఇద్దరు గొడవపడుతున్నట్లు వినిపించడంతో, వెంటనే అతనికి ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్‌గా వచ్చింది. తరువాత బంధువులు, పరిసరా ల్లో వెతికినా హనీఫ్ ఆచూకీ లభించలేదు. నవంబర్ 16న శంషాబాద్ పి.యస్‌లో ఫిర్యాదు చేసిన హమీద్, తన కోడలు షబానా బేగం, ఆమె తండ్రి మసూద్ ఖాన్, ఆమె సోదరులు సల్మాన్, సోహైల్, షానవా జ్‌లపై అనుమా నం వ్యక్తం చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బోనమ్మ తల్లి దీవెనలతో... బోలెడు అభివృద్ధి

- అమ్మవారి అశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు నవంబర్ 16(జనంసాక్షి):** అమ్మవారి అశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ వేడుకున్నారు. మున్సిపల్ ఫరిదిలోని పాత తాండూరు లో కోలువుదిరీన శ్రీ బోనమ్మ దేవాలయ జాతర ఉత్సవాల సందర్భంగా ఆదివారం అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ దర్శించుకున్నారు. ఆలయంలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదిస్తూ అమ్మవారి అనుగ్రం నిండుగా ఉండాలని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కోలువాలన్నారు.భోన్నమ్మ తల్లి అశీస్సులతో బోలెడంతా అభివృద్ధి జరుగుతుందన్నారు.

# తెలంగాణ ఎంపీడీవో అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రాష్ట్ర అధ్యక్షురాలు జొన్నల పద్మావతి**



**మేడ్చల్ (జనంసాక్షి) :** తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సెంట్రల్ అసోసియేషన్ తెలంగాణ శాఖ స్థాయి సమావేశం ఆదివారం ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు జొన్నల పద్మావతి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సెంట్రల్ అసోసియేషన్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఫోరం శాఖ సమావేశమై ఈ క్రింది విధంగా అంశాలను ఆమోదిస్తూ వీటిని ప్రభుత్వం వెంటనే అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వాహన సదుపాయం లేకపోవడం వలన అనేక సమస్యలు ఎదుర్కోవడంతో పాటు ప్రభుత్వ పథకాలను, సకాలంలో ప్రజలకు చేరవేయలేకపోవడంతో అనేక రకమైన ఇబ్బందులు వస్తున్నాయని, కావున ప్రభుత్వం వెంటనే మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వాహన సౌకర్యం కల్పిస్తూ పెండింగ్ లో ఉన్న వాహన బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు అర్హులైన మండల అభివృద్ధి అధికారులకు డిపిసి ద్వార డిప్యూటీ సీఈవోలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అంతేకాకుండా సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ఏకకాలంలో విడుదల చేయడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత భారంగా మారుతుండడంతో ఒకేసారి కాకుండా సర్పంచ్ ఎన్నికలు, ఎంపిటిసి ఎన్నికలు విడివిడిగా నిర్వహించాలని కోరారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ నిర్వహణ కొరకు వెంటనే నిధులు విడుదల చేస్తూ, తలసరి గ్రాంట్, సీనరేజీ చార్జీలు, స్టాంపు డ్యూటీ విడుదల చేయాలని కోరుతూ ఉద్యోగ సంఘాల నాయకులు ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం మోహన్, అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సంతోష్ కుమార్, రాష్ట్ర సంఘ బాధ్యులు చిరంజీవి, శ్రీనివాస్, కే రామకృష్ణ, యాదగిరి, రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్ రామకృష్ణ, కథలప్ప, విజయ్, వేణుగోపాల్ రావులతో తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రపంచ పెట్టుబడిదారుల చూపు తెలంగాణ వైపు



**మహేశ్వరం, నవంబర్ 16 (జనం సాక్షి):** ప్రపంచ పెట్టుబడిదారుల చూపు తెలంగాణ రాష్ట్రం వైపు మళ్లిందన్నారు.తెలంగాణ రాష్ట్రం పెట్టుబడిదారుల నిలయంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్కాన్ పేట్ గ్రామ రెవెన్యూ పరిధిలోని భారత్ ఫ్యూచర్ సిటీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ వనరులు,ప్రతిభ విస్తృతంగా ఉందన్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారుల కేంద్రంగా తెలంగాణ రాష్ట్రం మారుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను, పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తుందన్నారు. ప్రపంచ పెట్టుబడిదారులు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలను ఒక చోటకి తీసుకురావడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.దుబాయ్ లో నిర్వహించే దుబాయ్ ఫెస్టివల్ కంటే అద్భుతంగా పెట్టుబడిదారుల మహా వేడుకను హైదరాబాద్ లో జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తుందన్నారు.డిసెంబర్ 8,9 తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ సదస్సును 100 ఎకరాల విస్తీర్ణంలో భారీ ఎత్తున ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు.ఫ్యూచర్ సిటీ, గచ్చిబౌలి,హైటెక్ సిటీ, దుండిగల్ ప్రాంతాలు అనువైన స్థలాలుగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు,మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్,సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,ఏనుగు జంగారెడ్డి,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పెళ్లి హత్య...

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి:(జనంసాక్షి)** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది తమ్ముడి కులాంతర వివాహానికి అన్న సహకరించాడని అన్నను దారుణంగా కొట్టి చంపారు బాధిత కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ అదే గ్రామానికి చెందిన భవాని అనే యువతిని ప్రేమించాడు వేర్వేరు కులాలు కావడంతో పెద్దలు పెళ్లికి అంగీకరించరని భావించి ఈ నెల 8వ తేదీన గ్రామం నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఇందుకు సహకరించింది యువకుడి అన్న ఎర్ర రాజశేఖర్ అని భావించి యువతి బంధువులు కక్ష్య పెంచుకున్నారు.

ఈ నెల12న మాట్లాడుకుందామని రాజి కుదుర్చుకుందామని నలుగురు వ్యక్తులు రాజశేఖర్‌ను నమ్మించి గ్రామ శివారుకు తీసుకెళ్లారు. ఆక్కడ ఆయన్ను తీవ్రంగా కొట్టి చంపారు. తర్వాత మృతదేహాన్ని కారులో మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం యన్మన్ గండ్ల గేటు వద్దకు తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగులబెట్టారు కిడ్నాప్ చేసిన వెంటనే రాజశేఖర్ కుటుంబ సభ్యులు షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి తండ్రితో పాటు అనుమానం ఉన్న పలువురి పేర్లను పిర్యాదులో పేర్కొన్నారు అయినా తన భర్త రాజశేఖర్ ను దారుణంగా హత్య చేశారని మృతుడి భార్య వాణి మీడియా ముందు వాపోయింది హత్యకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని పలు ప్రజాసంఘాల దళిత సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు..



# ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం

**తలకొండపల్లి నవంబర్ 16(జనంసాక్షి):**

జాతీయ దినపత్రిక దినోత్సవ సందర్భంగా ఆదివారం తలకొండపల్లి పాత్రికేయ మిత్రులతో కలిసి తాజా మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా కేకును కోసి పాత్రికేయులకు తినిపించి, జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీలు మాట్లాడుతూ..సమాజంలోని ఆర్థిక,రాజకీయ,సామాజిక అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరే పాత్రికేయుల కృషి గణనీయమైందన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దరువుల శంకర్,గౌరవ అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్,మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,ప్రెస్ క్లబ్ సభ్యులు చంద్రకుమార్,తూర్పు శ్రీను,పోతుగంటి గణేష్,కడ్తాల్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం జంగయ్య,బారాస మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్,మాజీ సర్పంచులు వెంకటయ్య, లింగం గౌడ్, రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం ప్రజారోగ్యానికి హాని

**చెత్తను మున్సిపల్ వాహనాలకు అందించాలి**

**తాండూరు(జనంసాక్షి) :** చెత్తను సరైన పద్ధతిలో మున్సిపల్ వాహనాలకు అందించాలని మున్సిపల్ జవాన్, పారిశుధ్య కార్మికులు పలు వ్యాపారస్తుల దుకాణాలకు వెళ్లి అవగాహన కల్పించారు. ఆదివారం తాండూర్ పట్టణంలోని ఇందిరా చౌరస్తా నుంచి విలియం మూన్ వరకూ మున్సిపల్ జవాన్, పారిశుధ్య కార్మికులు అవగాహన కల్పించారు.తడి, పొడి చెత్తను వేరుచేసి, ప్రతిరోజూ వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో , ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం వల్ల ప్రజారోగ్యానికి హాని కలుగుతుందన్నారు. దోమలు, ఈగలు వంటివి వ్యాప్తి చెందుతాయన్నారు. రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో , డ్రైనేజీల్లో చెత్తను వేయరాదని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో..

# అక్రమాల "గుట్టు"పై అధికారుల స్పందన

**మేడ్చల్ (జనంసాక్షి) :** గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ ఆదాయానికి గండిపడే విధంగా చర్యలు ఎవరు తీసుకున్నా.. వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని గుండపోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ ఆర్.వెంకటగోపాల్ అన్నారు. ఆదివారం ఆయన విడుదల చేసిన రిజైన్డర్ లో గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో అక్రమ కట్టడాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసినా లేదా తమ దృష్టికి వచ్చినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనులను, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను సకాలంలో పూర్తిచేస్తూ సామాన్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నామని అన్నారు. కొందరు పనికట్టుకుని వారు చెప్పినట్టు వినకపోవడంతో కక్షతో పురపాలక సంఘం పరిధిలోని అధికారులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. వాస్తవానికి అధికారులు అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకే తమతమ విధులను నిర్వర్తిస్తూ ఉన్న అధికారుల ఆదేశాలను పాటించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ కు పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ అక్రమ నిర్మాణానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ అక్రమ నిర్మాణానికి తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. నిర్మాణాలు పూర్తి బాధ్యత టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులే పర్యవేక్షించాల్సి ఉంటుంది. రెవెన్యూ ఆఫీసర్ గా నా విధులు ట్యాక్సులు వసూలు చేయడం, మ్యుటేషన్లు చేయడం, నూతన ఇంటి నెంబర్లను కేటాయించడంతో పాటు రికార్డులలో పలు లోపాలను సవరించడం తప్ప అక్రమ నిర్మాణాలకు నాకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. నా పేరు చెప్పి ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడిన విషయం తన దృష్టికి తీసుకువస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చేవెళ్లలో వైభవంగా అయ్యప్పస్వామి దేవాలయం వార్షికోత్సవం

**చేవెళ్ల, నవంబరు 16 (జనంసాక్షి) :** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం 18వ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం మహపడి పూజ కన్నుల పండువగా నిర్వహించారు. శబరిమల మాలికపురం మెల్శాంతి బ్రహ్మశ్రీ పి.జి.మురళి నంబూతిరి, గురుస్వామి, ఎం.ఎం. కృష్ణనురుస్వామి, కిరణ్ హేందర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కిరణ్ కుమారాచార్యులు, ఆద్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. గణపతి, కుమార స్వామి విగ్రహలకు ప్రత్యేక పూజలు జరిపి అయ్యప్పస్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం, కుంకుమ, చందన పసుపు, భస్మాభిషేకాలను నిర్వహించి అయ్యప్పను కొలిచారు. గాయకుడు ఈలాపాటి శ్రీనివాస్ భజనబృందంతో భక్తిగీతాలు ఆలపించారు. ఆయ్యప్పను స్తుతిస్తూ భక్తులు ఆలపించిన గీతాలు, భజనలు అలరించాయి. అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పసేవా సమితి సన్నిదానం స్వాములు, మండలంలోని అన్ని గ్రామాల అయ్యప్ప మాలధారణ స్వాములు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్లలో కొత్త పాఠశాల భవనానికి నాంది

**రౌండ్ టేబుల్ ఇండియాను అభినందించిన ఎమ్మెల్యే యాదయ్య**

**చేవెళ్ల, నవంబర్ 16 (జనంసాక్షి) :** విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాల కోసం కొత్త భవనం నిర్మాణానికి ముందడుగు వేసిన రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ప్రతినిధుల నిర్ణయాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రశంసించారు. ఆదివారం చేవెళ్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టేందుకు ప్రజాప్రతినిధులు, సంస్థ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ%ొ% ప్రభుత్వ పాఠశాల కోసం దాదాపు కోటి రూపాయల కంటే ఎక్కువ నిధులు వెచ్చించి భవనం నిర్మించేందుకు ముందుకు రావడం రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ సామాజిక స్పృహకు నిదర్శనమన్నారు. పనులు త్వరలో ప్రారంభమై, చేవెళ్ల పట్టణ విద్యార్థులకు ఇది ఎంతో అవసరమైన సదుపాయాన్ని అందిస్తుందన్నారు. సంస్థ ప్రతినిధుల సేవాభావాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంఈవో పురందాస్, మాజీ ఎంపీపీ మల్లారి విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ ఉద్యోగిని శ్రీదేవికి బ్రెయిన్ స్ట్రోక్‌కి కారకులెవరు?




**మేడ్చల్ (జనంసాక్షి) :** మేడ్చల్ పురపాలక సంఘ కార్యాలయంలో మేనేజర్‌గా శ్రీదేవి విధులు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో సాధారణ బదిలీలలో భాగంగా పవన్ కుమార్ అనే ఉద్యోగి మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు తీసుకున్నాడు. ఆ తర్వాత పరిణామాలు పవన్ కుమార్ తనకు అనుకూలంగా వ్యవహారాలను చక్కపెట్టుకుంటూ మేనేజర్ శ్రీదేవికి ఎలాంటి పనులు అప్పజెప్పకుండా ఇన్చార్జి మేనేజర్ గా వచ్చినటువంటి పవన్ కుమార్ మేనేజర్ బాధ్యతలు నిర్వహించడం, మేనేజర్ గా ఉన్న శ్రీదేవికి మేనేజర్ స్థాయి బాధ్యతలు అప్పగించకుండా అవమానపరిచారన్న కారణంతో తీవ్ర మనస్థాపానికి గురైన మేనేజర్ శ్రీదేవి డిప్రెషన్ లోకి వెళ్లడంతో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతుంది. ఏది ఏమైనప్పటికీ మేనేజర్ గా ఉండి పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తున్న శ్రీదేవికి మేనేజర్ స్థాయి బాధ్యతలు అప్పజెప్పకుండా కమిషనర్ ఇన్చార్జిగా వచ్చిన పవన్ కుమార్ కు మేనేజర్ బాధ్యతలు అప్పగించడం సరికాదని పురపాలక సంఘం ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.